# కాకతీయులు, వారి సమకాలికులు

1. పల్నాటి యుద్ధంలో నలగాముడికి సహాయంగా, పలనాడుకు సైన్యాన్ని పంపిన కాకతీయ చక్రవర్తి? (గెజిటెడ్ 2005)

జ: **రుద్రదేవుడు**

2. యాదవరాజు వంశంలో ప్రసిద్ధి చెందిన రాజు? (గ్రూప్–1, 1994) జ: **సింఘన**

3. 'కంచి'వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరిం చిన కాకతీయ పాలకుడు? (గ్రూప్–1, 1991) జ: **గణపతి దేవుడు**

4. రామప్ప దేవాలయం ఎప్పుడు నిర్మించారు? (గ్రూప్–1, 1991)

జ: **క్రీ.శ. 1213**

5. పాలంపేటలోని ప్రసిద్ధ రామప్ప దేవాల యం నిర్మించిన వారు?(గ్రూప్–1, 1991)

జ: **రేచర్ల రుద్రుడు**

6. కాకతీయుల కాలంలో మోటుపల్లి రేవును సందర్శించిన విదేశీ యాత్రికుడు? (గ్రూప్–1, 1991)

జ: **మార్కోపోలో**

7. పచ్చల సోమేశ్వరాలయం ఎక్కడుంది? (గ్రూప్–1, 1991) జ: **పానగల్**

8. మాలిక్ కపూర్ చేతిలో పరాజయం పొంది న రాజు? (గ్రూప్–1, 1991)

జ: **వీరభల్లాల**

9. మొదటి బేతరాజు తొలి కాకతీయ రాజని ఏ శాసనం ద్వారా తెలుస్తోంది? (గ్రూప్–1, 2002) జ: **ఖాజీపేట శాసనం**

10. వరంగల్ నగర వర్ణన ఏ గ్రంథంలో ఉం ది?(గ్రూప్–1,2002) జ: **క్రీడాభిరామం**

11. ఆరవై ఏళ్లు పాలించిన కాకతీయ రాజు గణపతి(1199–1262) చేతిలో ఓడిపోని వారు? జ: **నెల్లూరు తెలుగు చోడులు**

12. మధ్యయుగ భారతదేశంలో 'ఇక్తా' అనే పదానికి అర్థం?

జ: **భూమి శిస్తు వసూలుకు ఇచ్చింది**

13. భక్తి ప్రబోధకుడు రామానుజంకు సంబం ధించింది? జ: **విశిష్టాద్వైతం**

14. ఎవరి కాలంలో 'మార్కో పోలో' ఆంధ్ర దేశాన్ని సందర్శించాడు? (గెజిటెడ్ 2005)

జ: **రుద్రమదేవి**

15. 'విలస' తామ్రశాసనం దేని గురించి వివరిస్తుంది? (గెజిటెడ్ 2005)

జ: **కాకతీయ రాజ్య పతనాంతర పరిస్థితులు**

16. మధ్యయుగ భారతదేశ 'రసాయన శాస్త్ర ప్రక్రియల్ని తెలిపే 'రసరత్నాకరం' గ్రం థాన్ని రచించింది? (గెజిటెడ్ 2005)

జ: **నాగార్జున సిద్ధుడు**

17. నృత్యకళలో 'జాయపసేనానికి' గురువుగా వ్యవహరించినవాడు? (గెజిటెడ్ 2005)

జ: **విశ్వేశ్వర శివాచార్య**

18. 'దాయగజకేసరి' అనే బిరుదున్న కాకతీ యరాజు? **జ: గణపతి దేవుడు**

19. 'ఇబన్ బటూటా' అనే యాత్రికుడు ఎక్కడి నుంచి వచ్చాడు? (గెజిటెడ్ 2005)

జ: **మొరాకో**

20. 'అభిలాషితార్థ చింతామణిని' రచించింది? (గెజిటెడ్ 2005)

జ: **సోమేశ్వర చాళుక్య**

21. కాకతీయ రాజ్య ముఖ్య ఓడరేవు పట్టణం? (గెజిటెడ్ 2005)

జ: **మోటుపల్లి**

22. తెలుగులో 'గణితసార సంగ్రహం' రచించింది? (గెజిటెడ్ 2005)

జ: **పావులూరి మల్లన**

23. ఎక్కడి నుంచి అధిక ధనాన్ని దోచుకున్న తర్వాత అల్లా ఉద్దీన్ ఖిల్జీ ఢిల్లీ సింహాసనం ఆక్రమించాడు? (గెజిటెడ్ 2005)

జ: **దేవగిరి**

24. భిన్నమైనదాన్ని కనుక్కోండి? (గ్రూప్–1, 2003)

1) మహానది 2) వైతరణీ
3) బ్రాహ్మణి 4) గోదావరి

జ: **3**

25. 'నౌకాచరిత్ర' సంగీత గ్రంథ రచయిత? (గ్రూప్ 1, 1994)

జ: **త్యాగరాజు**

26. పాల్కురికి సోమనాథుని రచన? (గ్రూప్ 1, 1994)

జ: **పండితారాధ్యచరిత్ర**

27. వరంగల్‌లోని 'పద్మాక్షి దేవాలయం' ఏ మతానికి చెందింది? **జ: జైనమతం**

28 త్రిభువనమల్ల, విక్రమచక్రి, చలమర్తి గండ, మహామండలేశ్వర బిరుదులున్న కాకతీయరాజు? **జ: రెండో బేతరాజు**

29. హనుమకొండలో 'వేయిస్తంభాల గుడి' (రుద్రేశ్వరాలయం)ని క్రీ.శ. 1162లో ఎవరు నిర్మించారు?

జ: రుద్రదేవుడు

30. 'గద్యాణం' అంటే? జ: బంగారు నాణెం

31. కాకతీయుల కాలంలో 'లెంకలు' అంటే?

జ: రాజు అంగరక్షకులు

32. 'నీతిసారం' గ్రంథ రచయిత, 'విద్యా భూషణుడు' అనే బిరుదున్న కాకతీయ రాజు? జ: రుద్రదేవుడు

33. కాకతీయుల రాజభాష? జ: సంస్కృతం

34. 'ప్రతాపరుద్ర యశోభూషణం' రచయిత?

జ: విద్యానాథుడు

35. ప్రతాపరుద్రుని ఆస్థాన కవి?

జ: విద్యానాథుడు

36. కాకతీయుల కాలంలో ప్రసిద్ధ రేవు పట్టణం మోటుపల్లిని ఏ విధంగా పిలిచేవారు?

జ: దేశీయకొండ పట్టణం

37. ప్రతాపరుద్రుని 'ఆస్థాన నాట్యకారిణి' పేరు? జ: మాచలదేవి

38. 'మాచలదేవి' ఏ గ్రంథంలోని పాత్ర? (గ్రూప్ 1, 1995)

జ: క్రీడాభిరామం

39. రామప్ప దేవాలయాన్ని ఏ కాకతీయరాజు కాలంలో నిర్మించారు?

జ: గణపతి దేవుడు

40. ఒరిస్సా 'గజపతుల సామ్రాజ్య' స్థాపకుడు? జ: కపిలేంద్రుడు

41. కాకతీయరాజుల రాజచిహ్నం?

జ: వరాహం

42. కాకతీయ సామ్రాజ్య స్థాపకుడు?

జ: వెన్నమనాయకుడు

43. 'మహ్మద్‌బిన్‌తుగ్లక్' ఏ కాకతీయరాజు కాలంలో వరంగల్‌పై దాడి చేశాడు?

జ: ప్రతాపరుద్రుడు

44. 'రుద్రదేవమహారాజు' పేరుతో కాకతీయ సామ్రాజ్యాన్ని పాలించింది?

జ: రాణీ రుద్రమదేవి

45. ''కాకతీయ రాజ్యభార-దేరేయ' అనే బిరుదు ఎవరికుంది? జ: రేచర్లరుద్రునికి

46. జాయపసేనాని 'నృత్తరత్నావళి' గ్రంథాన్ని ఏ భాషలో రచించాడు? జ: సంస్కృతం

47. ఓరుగల్లు లేదా 'ఏకశిలానగరం' ఎవరు స్థాపించారు? జ: కాకతీరుద్రదేవుడు

48. 'వరంగల్ కోట' నిర్మాణం ఏ కాకతీయ రాజు కాలంలో పూర్తి అయింది?

**జ: గణపతి దేవుడు**

49. హనుమకొండలోని 'వేయిస్తంభాల గుడి' ఏ దేవునికి సంబంధించింది?

**జ: రుద్రేశ్వరుడు**

50. 'ఉలుగ్‌ఖాన్' (మహ్మద్‌బిన్ తుగ్లక్) కాక తీయ రాజధాని వరంగల్‌పై ఎప్పుడు దాడి చేశాడు? **జ: క్రీ.శ. 1323లో**

51. 'తలారీ' అంటే?

**జ: గ్రామ రక్షక భటుడు**

52. 'విక్రమసింహపురి' ఆధునిక పేరు?

**జ: నెల్లూరు**

53. 'గజసాహిణీ' అంటే?

**జ: యుద్ధ ఏనుగులకు శిక్షణ ఇచ్చేవాడు**

54. 'కొరవిగోపరాజు' తన 'సింహాసన ద్వా త్రింశిక' గ్రంథాన్ని ఏ భాషలో రచిం చాడు? **జ: తెలుగులో**

55. 'హనుమకొండ' నుంచి వరంగల్‌కు రాజధానిని ఏ కాకతీయ రాజు కాలంలో మార్చారు? **జ: గణపతిదేవుడు**

56. 'తెలుగురాయ స్థాపనాచార్యుడు' అనే బిరుదు ఎవరికుంది?

**జ: జైతుగి (జైత్రపాలుడు)**

57. విదేశీ వర్తకుల సౌకర్యార్థం మోటుపల్లి అభయ శాసనం వేయించిన కాకతీయ రాజు? **జ: గణపతి దేవుడు**

58. ఓరుగల్లుపై తొలిసారి దాడి చేసిన 'ఢిల్లీ సుల్తానులు'? **జ: ఖిల్జీ వంశస్థులు**

59. అల్లా ఉద్దీన్ ఖిల్జీ జనరల్ 'మాలిక్ కపూర్' వరంగల్‌పై ఎప్పుడు దాడి చేశాడు?

**జ: 1310లో**

60. 'ఆయగార్లు' పదం దేన్ని సూచిస్తుంది?

**జ: గ్రామాధిపతులు**

61. 'పల్నాడు యుద్ధం' ఎప్పుడు జరిగింది?

**జ: క్రీ.శ. 1176లో**

62. కాకతీయ రాజుల కాలంలో ముఖ్య పరి పాలన విభాగం పేరు?

**జ: నాయంకర పద్ధతి**

63. 'మూరు రాయరగండ, వీరరుద్రమ గండ' లాంటి బిరుదులున్న కాకతీయరాజు?

**జ: ప్రతాపరుద్రుడు**

64. కాయస్థ అంబదేవుడిని ఓడించిన కాకతీయ రాజు? **జ: ప్రతాపరుద్రుడు**

65. ఆంధ్ర భాషా భూషణం వ్యాకరణ గ్రంథకర్త? **జ: కేతన**

66. సుమతీ శతకం, నీతిశాస్త్రముక్తావళి గ్రంథకర్త? **జ: బద్దెన**

67. విద్ధాలసాలభంజిక అనే సంస్కృత నాటకం రచయిత? **జ: రాజశేఖరుడు**

68. రంగనాథ రామాయణం గ్రంథ రచయిత?

**జ: బుద్ధరాజు**

69. కాకతీయుల కాలం నాటి బంగారు నాణేలు ఇటీవల ఆంధ్రదేశంలో ఎక్కడ లభించాయి?

**జ: కమ్మరి గూడెం (ఖమ్మం జిల్లా)**

70. 'విక్రమాంకదేవచరిత్ర' రచయిత?

**జ: బిల్హణుడు**

71. 'బృహదీశ్వర' ఆలయాన్ని నిర్మించింది?

(సివిల్స్ ప్రిలిమ్స్ 2001)

**జ: రాజరాజచోళుడు**

72. 'పాశుపత సిద్ధాంతం' ప్రతిపాదించిన వారు? (సివిల్స్ ప్రిలిమ్స్ 2001)

**జ: లకులీశుడు**

73. భారతదేశ చరిత్రలో రాజ్యమేలిన తొలి మహిళ?

**జ: రుద్రమదేవి**

74. 'వరంగల్‌ను' 'సుల్తాన్‌పూర్'గా మార్చింది? **జ: మహ్మద్‌బిన్ తుగ్లక్**

75. స్వయం భూదేవాలయానికి నాలుగు దిక్కులా 'కాకతీయ శిల్పతోరణాలు' నిర్మించిన రాజు? **జ: గణపతి దేవుడు**

76. 'ఆంధ్ర దేశాధీశ్వరుడు' అని ఎవరిని పేర్కొంటారు? **జ: గణపతి దేవుడు**

77. 'గీత రత్నావళి', 'వాద్య రత్నావళి', 'నృత్త రత్నావళి' గ్రంథాల రచయిత?

**జ: జాయపసేనాని**

78. 'ఘటోద్ధృతి' అనే బిరుదున్న కాకతీయ రాజు? **జ: రుద్రమదేవి**

79. ప్రతాపరుద్రుడు నర్మదానదీ తీరంలో ఆత్మహత్య చేసుకున్నట్లు ఏ శాసనాల ద్వారా తెలుస్తుంది?

**జ: ముసునూరి ప్రోలయ నాయకుడు అతని తల్లి 'కలువచేరు' శాసనాలు.**

80. వినుకొండ వల్లభరాయుడు 'క్రీడాభి రామం' అనే నాటకాన్ని ఏ భాషలో రచించాడు? **జ: తెలుగు**

81. కాకతీయుల కాలం నాటి 'చిత్రకళ' అవశేషాలు ఏ దేవాలయంలో కనిపిస్తాయి?

**జ: పిల్లలమర్రి దేవాలయం**

82. కాకతీయుల కాలంలో 'భూములను' కొలిచే సాధనాలు?

**జ: 'గడ' లేదా 'కోల'తో కొలిచేవారు**

83. 'పుల్లరి సుంకరి' దేనిపై 'కోల'తో కొలిచేవారు? **జ: పచ్చిక బీడులపై**

84. భారీ సాగునీటి సదుపాయాన్ని ఆంధ్ర దేశంలో చేపట్టిన తొలిరాజులు?

జ: **కాకతీయులు**

85. 'శ్రీభండారు' అంటే? **జ: కోశాధికారి**

86. కాకతీయుల పాలనా విభాగంలో రాజుకు సహాయం చేయడానికి 72 నియోగాలుం డేవి. వీటి అధిపతిని ఏమని వ్యవహ రించేవారు? **జ: బహత్తర నియోగాధిపతి**

87. కాకతీయ రాజులు 'సొంత భూములను' ఎలా పిలిచేవారు? **జ: రాచ దొడ్డి**

88. మధ్యయుగ చరిత్రలో సైన్య సమీకరణ కోసం 'నాయంక విధానాన్ని' ప్రవేశపెట్టిన రాజవంశం? **జ: కాకతీయులు**

89. ప్రసిద్ధి చెందిన పాకాల చెరువును ఏ కాకతీయ రాజు కాలంలో సేనాని 'జగదల ముమ్మిడి' తవ్వించాడు?

జ: **గణపతి దేవుడు**

90. గణపతి దేవుడి కాలంలో 'పాశుపత శైవం' మహోన్నత దశను అనుభవించింది. ఇతని శైవ దీక్షాగురువు?

జ: **విశ్వేశ్వర శివాచార్యులు**

91. 'బయ్యారం చెరువు' శాసనం ప్రకారం 'కాకతీయవంశ స్థాపకుడు' 'వెన్నమ నాయకుడేనని' పేర్కొన్న చరిత్రకారుడు?

జ: **పి.వి. పరబ్రహ్మ శాస్త్రి**

92. 'గజపతి మత్త-మాతంగ సింహ, ఒడ్డియరాయమాన సమర్ధన అనే బిరు దులను స్వీకరించిన రుద్రమదేవి సేనా నులు ఎవరు?

జ: **పోతినాయక పోలి నాయక**

93. 'కాకతీయుల కాలంలో' వాణిజ్య సుంకాల వసూళ్లను ఏ వర్తకశ్రేణులకు అప్పగిం చారు?

జ: **వీరబలన్జసమయ అయ్యవాల (వర్తక శ్రేణులు)**

94. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణాన్ని' ఏ భాషలో రచించాడు? **జ: తెలుగు**

95. 'ప్రేమాభిరామం' వీధి నాటక రచయిత?

జ: **రావిపాటి త్రిపురాంతకుడు**

96. కాకతీరుద్రదేవుడు వేయించిన 'అనుమ కొండ' శాసనం రాసిన (సంస్కృతంలో) లేఖకుడు? **జ: అచితేంద్రుడు**

97. 'సర్వేశ్వర శతకం' ఎవరు రచించారు?

జ: **యధావాక్కుల అన్నమయ్య**

98. 'వృషాధిప శతకం' రచయిత?

జ: **పాల్కురికి సోమనాథుడు**

99. 'శివతత్త్వసారం' శతకాన్ని ఎవరు రచించారు?

జ: **మల్లిఖార్జున పండితారాధ్యుడు**

100.'బయ్యారం చెరువును' తవ్వించిన వారు?

జ: **మైలాంబ (గణపతి దేవుడి చెల్లెలు)**

101.'రామప్ప చెరువును క్రీ.శ. 1213లో తవ్వించినవారు?

జ: **గణపతి దేవుని సేనాని రేచర్లరుద్రుడు**

102.మహబూబాబాద్ గ్రామం వద్ద 'కేసరి సముద్రం' తటాకాన్ని ఏ కాకతీయ రాజు తవ్వించాడు?

జ: **మొదటి ప్రోలరాజు**

103.ఓరుగల్లులోని 'పద్మాక్షి ఆలయ' నిర్మాత?

జ: **మొదటి ప్రోలరాజు**

SAKSHI